Regd. No. M.18.

విడి ప్రతి 30 పైసలు.

శుక్రవారం 27-8-71

దసరా సెలవులలో
సంపూర్ణ దక్షిణదేశ యాత్ర
10 రోజులు (21-9-71నుండి) రు 88/-
మైసూరు-బెంగుళూరు-ఊటీ
4 రోజులు (26-9-71నుండి) రు 38/-
అన్నపూర్ణ అండ్ జగద్గురు శంకర యాత్రా సంస్థ
పద్మా కాఫీవర్క్సు - టౌన్‌హాలుఎదుట
నెల్లూరు.

# జమీన్ రైతు

సంపుటి 43 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 34

28-8-71 శనివారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
THE VULTURES ARE HUNGRY
ప్రచండ పిస్టల్ రాతు
క్లింట్ ఈస్టువుడ్ నటించిన
గొప్ప యాక్షన్ చిత్రం - కలర్

# విప్లవ కవులను ప్రభుత్వం హీరోలను చేసింది!

కొందరు కవులు "విప్లవ" కవిత్వం వ్రాసినంత మాత్రాన విప్లవం వస్తుందని అలాంటి కవిత్వంవ్రాసే కవులు నమ్ముతున్నారో లేదో తెలియదుకాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం గట్టిగా నమ్ముతున్నదని చెప్పవచ్చు.

అలాంటి ప్రగాఢమైన నమ్మకమే లేకపోతే దిగంబర కవులుగాను, విప్లవ కవులుగాను చలామణి అవుతున్నవారిని పట్టి అరెస్టుచేసి ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద నిర్బంధంలో వుంచడంజరిగేదికాదు. నిజానికి ఈ విధంగా నిర్బంధానికి గురియైన నిఖిలేశ్వర్, జ్వాలాముఖి, చెరబండరాజుగార్ల గూర్చి చాలామందికి ఏమీతెలియదు. వారి కవిత్వంగూర్చి అసలే తెలియదు. ఒక రకంగా వీరి రచనలు నేటి సాంఘికార్థిక వ్యవస్థలోని కుళ్లుపట్ల, మేధావుల్లోను యువతరంలోను కల ఆగ్రహాన్ని ప్రకటిస్తున్నప్పటికీ, వాటిని చదివి ప్రేరణ పొంది క్రాంతికారులుగా మారడం ఎవరికైనా దుస్తరం.

ఒకవేపు వీరి రచనలు అసభ్యంగాను ఉత్తమ సాహితీ విలువలకు భిన్నంగాను ఉన్నాయనీ, అవి కవిత్వమే కాబోలవని

**మా హైదరాబాదు విలేఖరి**

ప్రభుత్వమన్నన, పోషణ పొందుతున్న కవులు పండితులు కృష్ణిభావం అవలంబిస్తుంటే ప్రభుత్వమేమో వీటిలో విప్లవ బీజాలను కనిపెడుతున్నది!

ప్రజలలో అశాంతి పేరుకొనిపోయి వారిలో విప్లవ భావాలు పెల్లుబికి విప్లవోద్యమం కొనసాగుతున్నప్పుడు, విప్లవాన్ని ప్రబోధించే కవిత్వం విప్లవానికి దోహదం చేస్తుంది. కాని అలాంటివిప్లవోద్యమమే లేనప్పుడు, కొందరు విప్లవ కవిత్వంపేర తమ వ్యక్తిగత రాగద్వేషాలను వ్యక్తం చేసినంత మాత్రాన విప్లవం ఎలా సంభవమో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు మేధా సంపన్నులు మాత్రమే చెప్పాలి.

చైర్మన్ మావోమార్గాన్ననుసరించి విప్లవాన్ని సాధించడానికి పూనుకున్న నక్సలైట్లుకూడా ఈ విప్లవ కవులను నిరసిస్తున్నారు. పైగా వీరి చిత్తశుద్ధి పట్లకాని, విప్లవ చైతన్యం పట్లగాని తమకు విశ్వాసం లేదనికూడా నక్సలైట్ మేధావులు బాహాటంగా చెబుతున్నారు. భారత కమ్యూనిస్టుపార్టీకి, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకి, ఇతర విప్లవ కమ్యూనిస్టు ముఠాలకు ఈ "విప్లవ" కవులపట్ల ఆదరణ గౌరవం కనిపించదు. అలాంటిది ఈ చేతిప్రేళ్లమీద లెక్కించదగిన "విప్లవ" కవులను ప్రమాదకారులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏవిధంగా భావిస్తున్నారో సామాన్యులకు అర్థంకావడం కష్టం. ఈ నిర్బంధాల మూలంగా వచ్చే విప్లవం ఆగిపోయిందేమో తెలియదుకాని, ఈ విప్లవ కవులు హీరోలుగా మాత్రం మారారు.

ప్రఖ్యాత కవి శ్రీ శ్రీ ని ఆంధ్రరాష్ట్ర అభ్యుదయ రచయితల సంఘంవారు చీల్చి...

—కొనసాగింపు 6 వ పేజీలో



**బంగ్లా ప్రజాధినేత ముజీబ్ ఏమైనాడో?**

నియంత యాహ్యా కత్తికి ఎరకాకుండా ఈ ప్రజానాయకుణ్ణి సభ్యప్రపంచం రక్షించుకోలేదా?

For GWALIOR Suitings, Shirtings, Sarees

Other TERENE Varieties

PLEASE VISIT :

TERENESHO

OPENING AT NELLORE

on 30th August 1971 at 7-30 p. m.

Opposite : BOMBAY DYEING.

